# కోదండరాముని సన్నిదిలోడిఐజి సుమతి

ఒంటిమిట్ట, జనవరి14, ప్రభాతవార్త:



స్దానిక కోదండరామాలయాన్ని శనివారం సాయంత్రం డిఐజి సుమతి సందర్శించారు. ఈసందర్బంగ ఆలయ ఆర్చకులు వీణరాఘవాచార్యులు, మనోజ్‌కుమార్‌లుస్వాగతం పలికి ఆలయ మర్యాదలుచేశారు. డిఐజి సుమతి స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఆర్చకులు వీణరాఘవాచార్యులు ఆలయ చరిత్రగురించి వివరించారు తరువాత తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ నటేష్‌బాబు, సిఐపురుషోత్తంరాజు, యస్ఐ మదుసూదన్‌రావు, ఆలయ ఆదికారులు తదితరులు పాల్గోన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 15 జనవరి 2023


# ఘనంగా గోదాదేవి కళ్యాణం

నందలూరు, జనవరి 14 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని నందలూరు పంచాయతిలో వెలసిన శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా 30 రోజుల పాటు సహస్త్ర పారాయణం నిర్వహించిన సందర్భంగా బోగి పండుగను పురస్కరించుకొని గోదాదేవి కళ్యాణాన్ని పురోహితుడు రామచంద్ర ఆధ్వర్యంలో యంబలూరు అనిల్‌కుమార్, నరసింహప్రసాద్, పల్లె నాగమోహన్, సుబ్బరాయుడు, శ్రీను సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు అందుకొన్నారు.

# ఏపీలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి

వార్త II వ పేజీలో

# బెరైటీస్‌లో బినామీల రాజ్యం !

**- గనుల్లో అవినీతి నిక్షేపాలు ! - సీఎం ఆశయానికి నీళ్లు - సంస్థ ఖజానాకు గండి**

**- ఓ అధికారీ కీ రోల్ - సర్వత్రా విమర్శలు గుప్పిస్తున్న వైనం**

ఓబులవారిపల్లె, జనవరి 14, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీలో అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఏ విభాగంలో చూసినా ఏదో ఒక అవినీతి వెలికి వస్తోంది. కంచె చేను మేసిన చందంగా సంస్థలో పనిచేసే కొందరి అధికారుల హస్తం ఉండడం రివాజైపోయింది. ఇందుగలడు.. అందుగలడన్నట్లు అన్ని చోట్ల అవినీతి సామ్రాట్లు రాజ్యమేలుతున్నాయి. ఇలాంటి వారికి ఏపీఎండీసీ కాసులు కురిపించే కామధేనువు అయింది. సంస్థలో పనిచేసే కొందరు బినామీలను ఏర్పాటు చేసుకున్నట్లు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. బినామీల ద్వారా సంస్థలో కొన్ని పనులు చేసుకుంటున్నారు. అటు ఉద్యోగ జీతం పొందుతూ ఇటు బినామీ ద్వారా మరో మార్గంలో అదనపు ఆదాయం పొందుతున్నారు. ఓ ఎక్స్‌పోర్ట్ పేరు మోసిన ప్రైవేటు సంస్థకు ఏకంగా బిజినెస్ అదనపు పేరుతో 4వేల టన్నులు మేలు రకం బెరైటీస్ ఖనిజాన్ని పంపిణీ చేశారంటే సదరు కంపెనీ సంస్థలోని పెద్దల బినామీదే అని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఓ ఉన్నతాదికారి బంధువులు కంపెనీగా చెప్పుకొస్తూ వారికి మేలైన ఖనిజాన్ని పంపిణీ చేస్తూ వారితో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకొని ఏపీఎండీసీ సంస్థకు గండి కొడుతూ ఆ సంస్థను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. ఇలాంటి నిర్వాకాలతో గనుల విస్తరణలో భాగంగా ఇళ్లు భూములు కోల్పోయిన నిర్వాసితులకు వందల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. మరికొందరు నిరాశ నిస్పృహాలకు గురై ఉద్యమాలకు సిద్ధమయ్యే పరిస్థితులు దాపురిస్తున్నాయి. సంస్థలోని కొందరి మితిమీరిన పేరాశతో కొన్ని సార్లు సంస్థకు అవినీతి మరకలు అంటుకున్నాయనే గుసగుసలు ఉన్నాయి. ఎక్కడ చూసినా ఓ ఉన్నతాధికారి వినామీలదే ఏపీఎండీసీ సంస్థలో వారి హవానే రాజ్యమేలుతోందనే ప్రచారం మెండుగా సాగుతోంది. ఇలాంటి బంధు ప్రీతితో సంస్థ ఆదాయినికి గండి పడడంతో పాటు సీఎం జగన్ ఆశయానికి నీళ్ల వదులుతున్నారనే ఆరోపణలున్నాయి.



ఇప్పటికైనా సంబంధిత రాష్ట్ర అధికారులు, నాయకులు చొరవ చూపి సంస్థలో జరుగుతున్న అవినీతిపై కొరఢా ఝుళిపించకపోతే సంస్థకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని విశ్వసనీయ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.




# పండుగకు పల్లెలకు పయనం...పట్టణం ఖాళీ

పీలేరు, జనవరి 14 ప్రభాతవార్త :

సంక్రాంతి పండుగకు పీలేరు పట్టణం జనం లేక ఖాళీగా మారింది. పట్టణం లో స్థిరపడిన 60శాతం మంది జనాభా వారి వారి పల్లెటూరులకు చేరుకోవడంతో పట్టణంలోని నివాస ప్రాంతాలు, రోడ్లు, వాహనాలు లేక ఖాళీగా మారాయి. నిత్యం రద్దీగా ఉండే ఆర్టీసి బస్టాండు ప్రయాణికులు లేక బోసిపోయింది. పీలేరు లోని ఆర్టీసి డిపోలో 100బస్సులు ఉండగా బయట ప్రాంతాల నుంచి మరో అధనంగా 100బస్సులు వస్తుంటాయి. ఈ బస్సుల మీద ఆధారపడిన సుమారు 15వేల మంది ప్రయాణికులు బస్టాండులో లేకపోవడంతో ఆ ప్రాంతమంతా జనసందడి లేకుండా పోయింది. రహదారుల్లో ఎప్పుడూ వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండేవి. అయితే పండగ కావడంతో మూడురోజులు పాటు రోడ్లన్నీ వాహనాల రాకపోకలు లేక ఖాళీగా మారనున్నాయి. వాస్తవానికి పట్టణంలో 1.20 లక్షలు మంది జనాభా ఉండగా ఇందులో 70వేల వరకు జనాభా వలస వచ్చిన వారే ఉన్నారు. అనేక మంది వలస



వచ్చి ఇక్కడ నివాసం ఏర్పరచు కొన్నారు. విద్యార్థులు కూడా వందలాది మంది ఇక్కడ చదువుకొంటూ నివాసాలు ఉంటున్నారు. దినసరి కూలీలకు వస్తూ పట్టణంలో ఉన్న వారు గ్రామాల్లోనే నాలుగు రోజులు పాటు ఉండిపోనున్నారు. వీరందరూ సంక్రాంతి పండుగకు తరలి వెళ్ళడంతో పట్టణంలో జన సంచారం తక్కువగా కనిపించింది.

# తాత్కాలిక రోడ్డు వద్దు....

## శాశ్వత రోడ్డు కావాలి



గాలివీడు.జనవరి14 ప్రభాతవార్త

మా గ్రామానికి తాత్కాలిక రోడ్డు వద్దు శాశ్వత రోడ్డు కావాలి మీ స్వప్రయోజనాల కోసం తాత్కాలిక రోడ్డు వేయడం వల్ల మేము తీవ్ర ఇబ్బందులను ఎదురొ్కంటామని గోపనపల్లి పంచాయతీ బండమీద నక్కలమండ్లపల్లికి చెందిన గ్రామ ప్రజలు పేర్కొన్నారు. నక్కలవాండ్లపల్లికి వేస్తున్న తాత్కాలిక రోడ్డును గ్రామ ప్రజలందరూ ఏకతాటిపై కొచ్చి జేసిబితో చేస్తున్న రోడ్డు పనులను అడ్డుకున్నారు. ఈ సందర్బంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ తమ గ్రామానికి గత కొన్ని సంవత్సరాలుగా రహదారి సమస్యను ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో పోటీ చేయు అభ్యర్థులు తమ గ్రామానికి శాశ్విత రోడ్డును వేయిస్తామని హామీ ఇస్తున్నారే తప్ప ఆహామీని ఇంతవరకు నెరవేర్చలేదని నిలదీశారు. ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు సమస్యను ఎదుర్కొంటున్నామని నక్కలవాండ్లపల్లి నుంచి పూజారివాండ్లపల్లికు శాశ్వత రోడ్డు వేయాలని వారు కోరారు. అనంతరం స్థానిక ప్రజా ప్రతినిది జోక్యం చేసుకుని ఒక నెల లోపల శాశ్వత రోడ్డు వేయిస్తామని హామీ ఇవ్వడంతో అక్కడ నుంచి ప్రజలు వెళ్లి పోయారు.




# భోగి మంటల్లో జీవో నెంబర్-1 పత్రాలు

## - టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, జనవరి 14, ప్రభాతవార్త:



తెలుగు ప్రజల ముఖ్య పండగ అయిన సంక్రాంతి పండగలో భాగంగా శనివారం జమ్మలమడుగు తెదేపా ఇన్ ఛార్జి భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని పొన్నతోట గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులతో కలిసి భోగిమంటలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్ ఛార్జి మొదటగా రాష్ట్ర ప్రజలందరికీ భోగి పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్‌పాలనలో ప్రజలు నిత్యా వసర సరుకులు ధరలు, పెరిగిన విద్యుత్తు ఛార్జీలు, ఇంటి పన్ను, చెత్త పన్నులు చెల్లించలేక పండగ కూడా చేసుకొనే పరిస్థితుల్లో లేరన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఓటు అనే ఆయుధంతో గద్దె దింపాలని తెలిపారు. ఈ సందర్భంగా జీవో నెంబర్-1 పత్రాలు భోగిమంటల్లో దగ్ధం చేశారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు యువకుడులాగా ప్రజలలో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుం టున్నారని టీడీపీ నాయకులు ప్రజల్లోకి వెళ్తే వైసీపీ ప్రభుత్వం గడ్డుకాలం వస్తుం దని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జీవో నెంబరు-1 ప్రవేశపెట్టారని అలాంటి జీవోలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మైనార్టీ నాయకులు కుళాయి గిరి, ఖదీర్, నాయకులు శీను, రాయల్ కిరణ్, జయచంద్ర, నరసింహ, నాయకులు, కార్య కర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



రైల్వేకోడూరు రూరల్, జనవరి 14 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజక వర్గంలోని ముఖ్యమైన రైతులు వ్యవసాయ పంటలు పండించే విధానంలో ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విపిఆర్ కండ్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ వ్యవసాయ కార్యాలయంలో రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటి ఛైర్మన్ సుదర శ్నన్‌రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని ప్రతిఒక్కరు పథకాలను సద్వినియోగం చేసుకొని రైతులు అభివృద్ధిపథంలో పయనించాలని సుదర్శన్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు కవిత, వ్యవసాయాధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు ఆత్మరక్షణ విద్యలో రాణించాలి



మదనపల్లెక్రైం, జనవరి 14 ప్రభాతవార్త:

విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఆత్మరక్షణ విద్యలో రాణించాలని మదన పల్లె విజయభారతి స్కూల్ ప్రిన్సిపాల్ నెహ్రూ యువకేంద్ర మాజీ సెలెక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ ఎన్.సేతు అన్నారు. శనివారం హోప్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో యూత్ కరాటే క్లబ్ ఆధ్వర్యం లో విద్యార్థులు బెల్ట్‌టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొ న్న ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఆత్మరక్షణలో ప్రావీణ్యం కలిగి ఉండాలన్నారు. 30 సంవత్సరాల వందలమంది విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చిన మాస్టర్ ఏఆర్. సురేస్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు రాణించాలన్నారు. కోరారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఏఆర్‌సురేష్‌తో పాటు శిక్షకుడు మనిసాయి, ట్రైనర్స్ మహేశ్వర్, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

# వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, జనవరి 14 ప్రభాతవార్త:

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్యకు యత్నించి ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. పోలీసుల కథనం మేరకు మదనపల్లె మండలం చీకలుబైలుకు చెందిన స్వరూపా సంక్రాంతి పండగకు పుట్టింటికి పంపలేదన్న నెపంతో భర్త నాగరాజతో గొడవ పెట్టుకొంది. దీంతో నాగరాజు మనస్థాంకు గురై శుక్రవారం రాత్రి పురుగులమందు సేవించి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబసభ్యులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు విచారణ చేపట్టారు. నిమ్మనపల్లె మండలం దిగువబురుజు గ్రామానికి చెందిన గంగులప్ప (57) కుటుంబ కలహాలతో శనివారం ఉదయం ఉంట్లోనే మద్యంలో పురుగులు మందు సేవించి ఆత్మహత్యకు యత్నించారు. కుటుంబసభ్యుల అతన్ని మదన పల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి అవుట్‌పోస్టు సిబ్బంది సమాచారాన్ని నిమ్మనపల్లె పోలీసులకు తెలియజేశారు.



## ఎమ్మెల్యే సహకారంతో పంచాయతీని అభివృద్ధి చేస్తా

### కొత్తపల్లి సర్పర్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 14, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి అడుగుజాడల్లో మరింత అభివృద్ధి చేస్తానని సర్పంచ్ కొనిరెడ్డి శివచం ద్రారెడ్డి పేర్కొన్నారు. గత పదేళ్ల నుండి ఎమ్మెల్యే రాచమల్లుతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని అమృత నగర్ అభివృద్ధిలో ఎమ్మెల్యే సహకారం మరువలేనిది అన్నారు ఇటీవల చిన్న చిన్న కారణాలవల్ల దూరమైనా తిరిగి ఆయన అడుగుజాడల్లో నడుస్తూ కొత్తపల్లె పంచా యతీ ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కొత్తపల్లి పంచాయతీలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ఐకమత్యంతో అత్యధిక మెజార్టీని సాధించి ఎమ్మెల్యేగా రాచమల్లును అఖండ మెజారిటీతో గెలి పించుకొని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చూడాలన్నదే మా అందరి ఆకాంక్షాన్ని పేర్కొన్నారు. సమావేశంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పో రెడ్డి నరసింహారెడ్డి జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పిట్టా బాలాజీ ఇర్ఫాన్ భాష కొని రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కొనిరెడ్డి సుబ్బారెడ్డి జాతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ సుధాకర్ మాదిగ పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణ దేవాంగులకు క్షమాపణ చెప్పాలి

### దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు



ప్రొద్దుటూరు జనవరి 14, ప్రభాతవార్త

రాష్ట్రంలోని దేవాంగ కులస్తుల మనో భావాలు దెబ్బతినేలా కించపరుస్తూ ప్రముఖ కథానాయకుడు నందమూరి బాలకృష్ణ వ్యంగ్యంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తక్షణమే దేవాం గులకు క్షమాపణ చెప్పాలని దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మరియు ప్రొద్దుటూరు దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు వుట్టి నాగ శయనం డిమాండ్ చేశారు. శనివారం స్థానిక దేవాంగ కళ్యాణ మండపంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఇటీవల ఒక ఛానల్ లో ఇచ్చిన ఇంటర్వ్యూ లో నందమూరి బాలకృష్ణ దేవాంగుల పై అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు రావణబ్రహ్మ వంశస్థులు దేవాంగుల వారి నాయకుడు రావణుడని వ్యంగ్యంగా వెకిలి నవ్వులతో దేవాంగ కులస్తుల మనోభావాలు దెబ్బ తినేలా వ్యాఖ్యలు చేయ డం దురదృష్టకరమన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలతో రాష్ట్రంలోని దేవాంగ కుల స్తులు మనస్థాపం చెందారని తక్షణమే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రొద్దుటూరు దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గిద్దలూరు ఈశ్వరయ్య కోశాధికారి కాటం రామకృష్ణ గౌరవాధ్య క్షులు ఉట్టి లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు పోసా రామచంద్రుడు సహాయ కార్య దర్శి కాటం వీరప్రసాద్ కార్యనిర్వాహక కార్యదర్శి గిద్దలూరు జలంధర్ డైరెక్టర్లు నర్సింహారావు పూస వేణుగోపాల్ మచ్చా వెంకట సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## ఏపీలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



వేంపల్లె, జనవరి 14, ప్రభాతవార్త :

సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిం చాలని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి డిమాండ్ చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం కొనసాగించే విషయమై రాష్ట్ర కాంగ్రెస్ కమిటి తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న మాటకు కట్టుబడి అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని ఆయన అన్నారు. దీనివలన లక్షలాది మంది ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ప్రయో జనం కలుగుతుందని ఆయన అన్నారు. ఏపీలో వైకాపా ప్రభుత్వం ఉద్యోగులను, విశ్రాంత ఉద్యోగులను నమ్మించి మోసం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ప్రభు త్వం ఇటీవల విడుదల చేసిన జీవోనెం.1ను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన భోగిమంటల్లో దహనం చేశారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, బద్రి, బాబి, రాఘవయ్య పాల్గొన్నారు.

## చీకటి జీవో నెం.1ను రద్దు చేయాలి

వేంపల్లె, జనవరి 14, ప్రభాతవార్త :



వైకాపా ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నెం.1ను రద్దు చేయాలని టీడీపీ వేంపల్లె మండల కన్వీనరు రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహ్మద్ షబ్బీర్‌లు డిమాండ్ చేశారు. శనివారం భోగి పండుగ సందర్భంగా మండల టీడీపీ కమిటి ఆధ్వర్యంలో భోగిమంట్లో చీకటి జీవోనెం.1 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జీవో అప్రజా స్వామికం, రాజ్యాంగ వ్యతి రేకం అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ద్వారా సంక్రమించి భావ ప్రకటన స్వేచ్ఛకు ఇది విఘాతమన్నారు. జనవరి 23వరకు సస్పెండ్ చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయమని తెలిపారు. కార్యక్రమం లో టీడీపీ పార్లమెంట్ ఎస్టీసెల్ అధ్యక్షుడు మేదర రవి కుమార్, మహమ్మద్ ఇనయతుల్లా, గంగాధర్, గోగుల మల్లికార్జున, మారుతి, ఈశ్వరయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, డక్కా రమేష్, రైతు సంఘం తాలూకా ఇన్‌ఛార్జి నాగభూషణంరెడ్డి, మహబూబ్ షరీఫ్, యాసిన్ పాల్గొన్నారు.

## మృతి చెందిన మత్తయ్యకు నివాళులర్పించిన సిపిఐ బృందం

పోరుమామిళ్ళ రూరల్, జనవరి14, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులుగా, విద్యార్థి, యువజన సంఘం లో , సిపిఐ పార్టీ సభ్యునిగా 20 సంవత్సరాలు అనునిత్యం సంగాల రంగాల పని చేసిన కడుగు మత్తయ్య అలియాస్ రామయ్య కు పోరుమామిళ్ల సిపిఐ మండల పార్టీ అర్పించారు. శుక్రవారం పోరుమామిళ్ల మండలం బొప్పాపురం పైన తన వ్యక్తి పొలానికి నీళ్లు కోసం తెలుగు గంగ కాలవలో తూము వద్ద పోయి , జారిపడి మృతి చెందడం జరిగింది. అనంతరం గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, పోలీసులు, అందరు కూడా శ్రమించి శనివారం ఉదయం ఉదయం ఐత్రం పేట పై భాగాన తెలుగు గంగ కాలవలో శవం కనబడడం జరిగింది . బి కోడూరు పోలీస్ వారు కేసు నమోదు చేసి, పోరుమామిళ్ల ప్రభుత్వ హాస్పిటల్లో పోస్టుమార్టం చేయించి అనంతరం వారి స్వగ్రామం బొప్పాపురం లో అంత్యక్రియల కార్యక్రమం చేయడం జరిగింది, మత్తయ్య భార్య ముత్యాలమ్మ, వారి కుమారుడు సిద్దయ్య, వారి కుమార్తె స్వాతి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, చెన్నయ్య, సిపిఎం నాయకులు వీరయ్య, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి టెక్నికల్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ

కురబలకోట, జనవరి 14 ప్రభాతవార్త:



జాతీయస్థాయి టెక్నికల్ పెస్టులో మిట్స్ కళాశాలకు చెందిన బీటెక్ విద్యా ర్థులు ప్రతిభ కనపరిచారు. కడపలోని కేఎస్ఆర్ఎం కళాశాలలో జరిగిన జాతీయ స్థాయి టెక్నికల్ పేస్టులో బిటెక్ మూడవ సంవత్సరం మెకానికల్ విద్యార్థులు మొదటి బహుమతులు గెలుచుకొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ తెలిపారు. విద్యార్థులు మణికంఠ, సందీప్‌కుమార్, మణితేజ, షేక్ షమీర్ క్రాంక్‌లివర్స్ మెకానిజంతో బహుళ ప్రయోజనకారి స్ప్రే పరికరం మొదటి బహుమతిని గెలుచుకొన్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. వీరికి నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు అందుకొన్నారని ఆయన తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థు లను కరస్పాండెంట్‌కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ ప్రిన్సిపాల్, విభాగాపదితులు లక్ష్మణరావు అధ్యాపకులు అభినందించారు.

## భోగిమంటల్లో జీవో నెం. 1 దగ్ధం

కురబలకోట, జనవరి 14 ప్రభాతవార్త:



ప్రతిపక్ష పార్టీల నాయకులను అణిచి వేసేందుకు జగనన్న ప్రభుత్వం జారీచేసిన చీకటి జిఓనెంబర్ 1 పత్రాలను శనివారం ఉదయం అంగళ్ళులోని టిడిపి కార్యాలయం వద్ద భోగి మంటల్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాజంపేట బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం చీకటి జీఓ నెంబర్ 1ను జారీచేయడం అప్రజాస్వామికం అన్నారు. సిఎం జగన్ వైసిపి నాయకులకు ఓటమి భయం పట్టుకొం దని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ నాయకుల సభలు, ర్యాలీలు,. సమా వేశాలు నిర్వహించరాదని జారీ చేసిన జిఓలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్య క్రమంలో మాజీ వైస్ ఎంపిపి వెంకటరమణారెడ్డి, బొగ్గుభాస్కర్, సదాశివ, ఆలంవల్లీలు పాల్గొన్నారు.

## మదనపల్లె నుంచి బెంగుళూరుకు ప్రత్యేక బస్సులు

మదనపల్లె, జనవరి 14 ప్రభాతవార్త :

మదనపల్లె నుంచి బెంగుళూరుకు సంక్రాంతి పండగ సందర్భంగా ప్రత్యేక ఆర్టీసి బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. మదనపల్లె వన్‌డిపో నుంచి మదనపల్లె టు బెంగుళూరుకు ఆదివారం నాలుగు సర్వీసులు 14.00గంటలకు, 15.30, 16,30, 17.00గంటలకు యలహకం కు, సోమవారం ఉదయం 4.45, 5,15, 14.00,15,30, 16.30 17.00 యలహంకుకు, 17వ తేదిన మంగళవారం ఉదయం 4.45, 5.15లతో పాటు రెగ్యులర్ సర్వీసులు ఉంటాయన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో నిమ్మనపల్లె టిడిపి నాయకులు

నిమ్మనపల్లె, జనవరి 14 ప్రభాతవార్త:

రాష్ట్ర టిడిపి పార్టీ అధ్యక్షులు స్వస్థలమైన నారావారిపల్లెలో సంక్రాంతి సంబ రాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి అధికారంలోకి రావాలని కోరారు. నారాచంద్రబాబు నాయుడు మనవుడు లోకేష్‌బాబు కుమారుడు దేవాంత్‌ను ఎద్దులబండిలో ఊరేగించి సంబ రాలు జరుపుకొన్నారు. ఈసంబరాల్లో పార్టీ మండల అధ్యక్షులు కుర్రా రమణ కార్యకర్తలతో పాల్గొన్నారు.

## టీడీపీ నేత వాసుకి సంక్రాంతి శుభాకాంక్షలు

### - జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు డా.తాహిర్

కడప వైద్యవిభాగం, జనవరి 14, ప్రభాతవార్త:



సంక్రాంతి సందర్భంగా జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.తాహిర్ టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులు దంపతులకు పూల బొకే ఇచ్చి పండగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాసులు తన స్వగృహంలో సంక్రాంతి పండగ శుభ సందర్భంగా కుల మతా లకు అతీతంగా పండగ విందు ఇవ్వడం అభినందనీయమని తాహిర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నేత అబ్దుల్ వాజీద్, టీడీపీ మైనార్టీ రాష్ట్ర నాయకులు జిలానిబాషా, ఆర్‌కే సేవా సమితి అధినేత అబ్దుల్ రాయల్ కరీముల్లా, ఎంఎఫ్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీ ఖాన్, అష్రఫ్ అలీఖాన్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు

గోపవరం,జనవరి, 14 ప్రభాతవార్త;



మండలంలోని వల్లెరవారి పల్లెకు శివార్లలో వెలసిన మహిమాణ్విత శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి శనివారం ఉదయం ప్రత్యేకాభిషేకాలను నిర్వహిం చారు. ఆలయ పూజారి పెంచలయ్య ఆధ్వర్యంలో భోగి పండుగ ఉత్సవాలు కూడా జరిగాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామిని దర్శించు కోవడంతోనే ఏర్పడిన చీడ పీడలు నివారించబడుతున్నాయని భక్తులు ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తోన్నారు. అందుబాటులో ఉన్న ఈ స్వామిని అదిక సంఖ్యలో భక్తులు ప్రతి నిత్యం దర్శిం చుకోంటున్నారు. ప్రతి శనివారం ఈ స్వామి దగ్గర ప్రత్యేక పూజా కార్య క్రమాలు జరుగుతున్నాయి. పలు రకాలైన సమస్యలను ఎదుర్కోంటున్న బాధి తులు శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకొని ప్రశాంతమైన జీవనాన్ని గడుపుతున్నారు. గౌతమ్‌నాయుడు అన్నదానానికి అవసరమైన ఆర్థక సహా యాన్ని అందచేసారు. రూ,10 వైద్యసేవలను అందిస్తూన్న సూరి పర్విన్,లోక సంస్థ నేషనల్ హూమన్ రైట్స్ అధ్యక్షులు జిపి నరసింహులు,బెంగుళూరుకు చెందిన సిబిఐ అదికారి ప్రదీప్ కుమార్ స్వామిలు.పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## జూదం, అసాంఘిక కార్యక్రమాలపై నిఘా : రిమ్స్ సీఐ

కడప క్రైం, జనవరి 14, ప్రభాతవార్త:



సంక్రాంతి పండగ నేపథ్యంలో సంప్ర దాయాల ముసుగులో కోడి పందేలు, జూదం, మటట్కా, పేకాట అసాంఘిక కార్యకలాపాలపై క్షేత్రస్థాయిలో నిఘా ఉంచుతూ విధుల్లో అప్రమత్తంగా ఉండా లని రిమ్స్ సీఐ కె.రామచంద్ర సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు శనివారం రిమ్స్ పోలీసుస్టేషన్ ఆవరణలో సీఐ రామచంద్ర సిబ్బందికి దిశా నిర్దేశ: చేశారు. రిమ్స్ పోలీసుస్టేషన్ పరిధిలో ఆయా వార్డుల్లో విధుల్లో ఉండే మహిళా పోలీసులు పరిస్థితులను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలన్నారు. సంక్రాంతి సందర్భంగా ఎలాంటి అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్య క్రమంలో ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

## 9మంది కోడి పందెం ఆటగాళ్లు అరెస్ట్

వీరబల్లి.జనవరి14 ప్రభాతవార్త

మండలంలో గడికోట ప్రాంతంలో యడబల్లి సమీపంలో కొమిటిపల్లి దగ్గర మామిడితోటలో శనివారం కోడి పందె ఆడుతుండగా 9 మందిని అరెస్ట్ చేసి మూడు కోడి పుంజలును, 4300 రూపాయలను స్వాదీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్ఐ రహీముల్లా తెలిపారు. సమాచారం తెలుసుకొని గడికోట ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టడంతో సంఘటనా స్థలానికి చేరుకుని అరెస్ట్ చేసినట్లు వారు తెలిపారు. వీరికై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు తెలపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీరసింహారెడ్డి థియేటర్‌లో పంతగాని

రైల్వేకోడూరు రూరల్, జనవరి 14 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని సిద్ధేశ్వర థియేటర్ వద్ద శనివారం పంతగాని నరసింహప్రసాద్ వీరసింహారెడ్డి సినిమా థియేటర్‌లో అభిమానుల మధ్య సందడి చేశారు. ఈ సందర్భంగా పంతగాని నరసింహప్రసాద్ మాట్లాడుతూ బాల్యదశ నుంచి స్వర్గీయ నందమూరి తారకరామారావు, నటసింహ నందమూరి బాలకృష్ణ సినిమాలు అంటే తనకెంతో ఇష్టమని, ముఖ్యంగా శనివారం స్థానిక థియేటర్‌లో బాలకృష్ణ చేసిన నటనకు అభిమానుల మధ్య పంతగాని నరసింహప్రసాద్ హల్‌చల్ చేసి పలు పాటలకు నరసింహప్రసాద్ నృత్యాన్ని చేసి అభిమానులను కేరింతలు కొట్టించారు. వీరివెంట తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, దినేష్, కూని చంద్రయ్య, ఎం.అమర్, సుబ్బరాయుడు, హరితో పాటు తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు మేలు జరగాలి

### అయ్యప్ప పూజల్లో ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు రూరల్, జనవరి 14 ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలు మకర సంక్రాంతి పండుగను పురస్క రించుకొని చల్లంగా ఉండాలంటూ శని వారం అయ్యప్ప గుడి నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతిఒక్కరు భక్తిభావాలతో ఉండాలని, ముఖ్యంగా ప్రజలు సుభిక్షంగా చల్లటి ఆశీస్సులు అయ్యప్పస్వామి అందరికి అందజేయాలని ఆయన కోరుకున్నట్లు రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట శివసాయి, పంజం సందీప్‌రెడ్డి, ఆర్యవైశ్య అధ్యక్షులు గునిశెట్టి రమేష్, భుజంగేశ్వరదేవాలయ పోకల సుబ్బరాయుడు, మల్లెంకొండు నవీన్, గునిశెట్టి సాయి, రమేష్, కొప్పల శంకరయ్య పాల్గొన్నారు.

## మండలవ్యాప్తంగా ఘనంగా భోగి పండుగ

చిట్వేలి, జనవరి 14 ప్రభాతవార్త



చిట్వేలి మండలవ్యాప్తంగా శనివారం సంక్రాంతి పండుగలో మొదటి రోజు భోగిపండుగను ప్రజలంతా తమ ముంగిట్లో భోగి మంటలు వేసి భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంటి ముందు రంగు రంగులతో ప్రత్యేకంగా సంక్రాంతి ముగ్గులను ఆడపడుచులు చూడముచ్చటగా తీర్చిదిద్దారు. ఇంటిలోని పాత వస్తువులను భోగి మంటల్లో వేసి తమలోని చెడు అలవాట్లను దూరం చేయాలని, కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాశ్చర్యాలు అదుపులో ఉంచుకుని భోగభాగ్యాలను ప్రసాదించాలని భగవంతున్ని కోరుకున్నారు. చిట్వేలి పురవీధుల వ్యాపార సముదాయాలు జోరందుకున్నాయి. ఆదివారం రోజున మర సంక్రాంతికి పితృదేవతలను పూజించడం కోసం ప్రజలు సన్నద్ధమయ్యారు. చివరి పండుగ కనుమ రోజున గొబ్బెమ్మల ఏర్పాట్లను యువత నడుం బిగించింది. మండల వ్యాప్తంగా ఎలాంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా ఎస్ఐ సుభాష్ చంద్రబోస్ తమ సిబ్బందితో గట్టి నిఘా ఏర్పరిచారు.

## ఘనంగా భోగిపండుగ

పుల్లంపేట, జనవరి 14 ప్రభాతవార్త

పుల్లంపేట మండలంలో బోగిపండుగ ప్రజలు ఘనంగా నిర్వహించు కొన్నారు. సంక్రాంతిలో మొదటిరోజు అయిన బోగిపండుగ నాడు ఉదయమే రేగిపండ్లతో స్నానాన్ని చేసి కొత్త బట్టలతో ముస్తాబు అయి ఈ పండుగను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితి. అయితే శనివారం రోజున ఈ బోగి పండుగ రావడంతో ఎక్కడా సందడి మాత్రం కనిపించలేదు. మటన్, చికెన్ దుకాణాలు వెలవెలబోయాయి. రెండో రోజు ఆదివారం అయినా పెద్దల పండుగ కావడంతో ఆదివారం రోజు కూడ మాంసాహారం ఉండదు. మూడో రోజు కనుమ రోజున కొంత మాంసాహార ప్రజలకు పండుగ కనిపించే అవకాశం ఉంది. దాంతో మొదటి రెండు పండుగల్లో మొదటి రెండు రోజులు సాఖాహారంతోనే పండుగలను నిర్వహించుకోవడం జరుగుతోంది. ఇంటిల్లిపాది పశువుల పండుగ రోజే జరుపుకోవడం జరుగుతుందని పలువురు ప్రజలు పేర్కొన్నారు. కనుమ రోజున సెలవుదినం కాకపోవడంతో సోమవారానికి గ్రామసీమల నుంచి పట్టణాల వైపుకు ప్రయాణాలు మొదలయ్యే అవకాశాలు ఉన్నాయి.

## భోగి సంబరాల్లో ప్రజలు

రైల్వేకోడూరు రూరల్, జనవరి 14 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలో శనివారం బోగి మంటలను వేసి ఘనంగా బోగి పండును నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వీధుల్లో తెల్లవారు జామునుండే బోగిమంటలను వేసుకొని నూతన వస్త్రాలతో కుటుంబ సభ్యులు ఘనంగా బోగి పండుగను నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలో బోగిపండుగ ను పురస్కరించుకొని దుకాణ యజమానులు భారీఎత్తున ధరలు పెంచి వస్తువులను విక్రయించారని, దీనిపై నియంత్రణ అధికారులు నిమ్మకు నీరెత్తిన విధంగా ఉన్నట్లు పట్టణవాసులు విమర్శించారు.

## సైకో పాలన పోవాలి... సైకిల్ పాలన రావాలి

### మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్


నందలూరు, జనవరి 14 ప్రభాతవార్త



ఆంధ్రరాష్ట్రంలో సైకోపాలన పోవా లని, సైకిల్ పాలన రావాలని మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి పసుపులేటి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం బోగి పండుగను పుర స్కరించుకొని జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశంపార్టీ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు సూచన మేరకు నందలూరులో బోగిమంటల్లో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన జిఒ నంబరు-1 పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రజలు అనేకరకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఉద్యమాలు చేసే హక్కు ప్రజలకు ఉందన్నారు. సైకో ప్రభుత్వం తెచ్చిన జిఒ నంబరు1ని హైకోర్టు మొటిక్కాయ వేసి తాత్కాలికంగా రద్దు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు

## మాదిగల ఆత్మీయ సమాలోచన సభ విజయవంతం

పోరుమామిళ్ల రూరల్, జనవరి 14, ప్రభాతవార్త



బాబు జగజీవన్ రామ్ ఆశయ సాధ న సమితి ఆధ్వర్యంలోఅనగా శని వారం పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల ఆవరణంలో బద్వేల్ నియోజకవర్గ మాదిగల ఆత్మీయ సమాలోచన సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా సగిలి జాకోబ్ పర్యవేక్షకులుగా యంబడి ఈశ్వర్ వ్యవహరించారు. అన్ని సంఘాల మాదిగ నాయకులు మాదిగ అధికారులు మాదిగ ఉద్యోగులు ముఖ్యముగా బద్వేలు నియోజకవర్గ మాదిగ ప్రజలు యువత విద్యార్థులు వివిధ ప్రజా సంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమావేశం లో మాదిగ విద్యార్థుల అభివృద్ధి మాదిగల రాజకీయ చైతన్యం మాదిగల ఐక్యతపై వక్తలు ఉపన్యసించారు. ప్రధాన వక్తలుగా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేవీ రమణ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సగిలి ప్రకాష్ రావు, ఎంపీడీవో సగిలి విజయ రావు, అభ్యుదయ చైతన్య వేదిక చీపాటి రాజేశ్వర రావు, జిల్లా ఎంబీఏ అధ్యక్షులు పిచికే బాబు, గంగన్న, నియోజకవర్గం అధ్య క్షులు జంపారపు ప్రభాకర్, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

## నరసింహ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం: సిఐ

### సంక్రాంతి కానుకగా నిరుపేదలకు నిత్యావసర సరుకులు వితరణ

బద్వేలు అర్బన్, జనవరి 14 ప్రభాతవార్త :



బద్వేలు పట్టణంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని నిరుపేద ప్రజలకు నరసింహ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ నరసింహ సహకారంతో పలువురు నిరుపేద ప్రజలకు నిత్యావసర సరుకులను అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా వితరణ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నరసింహ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి వారి మానవత్వాన్ని చాటుకోవడం అభినందనీయం అన్నారు. మూడు రోజుల పాటు తెలుగు ప్రజలు అంత్యంత వైభవంగా జరుపుకునే అతి పెద్ద పండుగ అయిన సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బద్వేలు పట్టణంలో నిరంతరాయంగా పట్టణాన్ని పరిశుభ్రం చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో పాటు, పలువురు నిరుపేద ప్రజలకు శనివారం బోగి పండుగ నాడు నరసింహ ఛారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 18 రకాల నిత్యావసర సరుకులు అందజేసి నిరుపేదల పట్ల వారి మానవత్వాన్ని చాటుకోవడం ఎంతో సంతోషకరం అన్నారు. రాబోవు రోజులలో కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగించాలని సీఐ వెంకటేశ్వర్లు వారిని అభినందించారు. అనంతరం నరసింహ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ నరసింహ మాట్లాడుతూ సమాజ సేవే తమ లక్ష్యంగా ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, తమ ట్రస్ట్ ద్వారా నిరుపేద ప్రజలకు చేయూతనిచ్చే లక్ష్యంతో తాము కృషి చేస్తామన్నారు. అనంతరం సీఐ వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించి వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంశీ, బాలాజీ, రాజశేఖర్, అంజి, శివ ప్రసాద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సంక్రాంతి కానుకగా పేదలకు వస్త్రాలు పంపిణీ

### - మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి



బద్వేలు అర్బన్, జనవరి 14 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని సిద్దవటం రోడ్ విద్యా నగర్‌తో పాటు పలు కాలనీలలో నివాసం ఉండే నిరుపేద ప్రజలకు సంక్రాంతి పండుగను పురస్కరించు కొని మున్సిపల్ వైస్ ఛైర్మెన్ యర్రగొల్ల గోపాలస్వామి, యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బుర్రి రాజా యాదవ్ ల ఆధ్వర్యంలో నిరుపేద ప్రజలకు సంక్రాంతి కానుకగా చీరెలు, జాకెట్లను వితరణ చేశారు. అనంతరం మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగ నిలుస్తుందని, సంక్రాంతి పండుగ అంటేనే మూడు రోజుల పాటు కుటుంబ సమేతంగా ఎంతో సంతోషంగా జరుపుకుంటారని, అయితే నిరుపేద ప్రజలు ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బంది పడకూడదని, సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని పలువురు నిరుపేదలకు చీరెలు, జాకెట్లను పంపిణీ చేసి, పేద ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలి

### - సౌదరి వెంకట సుబ్బారెడ్డి

బద్వేలు రూరల్, జనవరి 14 ప్రభాతవార్త :



తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని శ్రీ సాయి వసుధ ట్రస్ట్ ఛైర్మెన్ సౌదరి వంకట సుబ్బారెడ్డి అన్నారు. మండల పరిధిలోని నక కలగండి సమీపంలో వెలసివున్న శ్రీశ్రీశ్రీ దప్పిలేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పలువురు ప్రజలు బోగి మంటలతో బోగి శుభాకాం క్షలు తెలియజేసుకున్నారు. అనంతరం అమ్మవారికి వేకువజాము నుండే ప్రత్యేక అభిషేకాలతో, పూల మాల లతో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. పండుగను పురస్కరించు కొని ముగ్గుల పోటీలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి వసుధ ట్రస్ట్ ఛైర్మెన్ సౌదరి వెంకట సుబ్బా రెడ్డి మాట్లాడుతూ బోగి మంటలతో ప్రారంభమై తెలుగు వారి సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించే విధంగా మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ సంక్రాంతి అని పేర్కొ న్నారు. అనంతరం శ్రీ సాయి వసుధ ట్రస్ట్ అడ్వకేట్ కృష్ణ మాట్లాడుతూ ప్రజల జీవితాలలో కొత్త వెలుగులు, ఆనందాన్ని నింపాలని కోరుకుంటున్నా నన్నారు. అనంతరం కడప ఎన్జీవో హోం రవి శంకర్, శ్రీ జయలక్ష్మి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అమ్మవారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించడం జరిగింది. కార్యక్రమంలో శ్రీ సాయి వసుధ ట్రస్ట్ మేనేజర్ ఆరీఫ్ బాష, అర్చకులు రామకృష్ణ స్వామి, ప్రధాన అర్చకులు రామసుబ్బారావు, నిమ్మ కాయల రామచంద్రారెడ్డి, బ్రహ్మంగారి మఠం డా॥ శీలం బాలగౌడ్, లక్ష్మీదేవి మరియు భక్తులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలకవర్గాలు : యుటిఎఫ్



పోరుమామిళ్ల రూరల్ జనవరి 14, ప్రభాతవార్త

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణా ళికా బద్ధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ ఆరోపించారు. శనివారం ఉదయం పోరుమామిళ్లలోని యుటిఎఫ్ కార్యాలయంలో ప్రాంతీయ మండలాల కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ బాధ్యతలనుండి తప్పు కునేందుకు విద్యను సంస్కరణల పేరుతో ప్రైవేటీకరి స్తున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గద్దెనెక్కాక మాట తప్పాడని విమర్శించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, పాఠశాలను వీలీనం చేసే ప్రక్రియను ఆపాలని డిమాండ్ చేశారు. ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు శాశ్వత ప్రాతిపదికన స్థానాలు కేటాయిం చాలని, ఉపాధ్యాయ బదిలీలను నిర్వహించాలని కోరారు. సమావేశంలో పోరు మామిళ్ల అధ్యక్షులు కృష్ణయ్య, ట్రెజరర్ ఈశ్వరరావు, కాశినాయన మండలం అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కలసపాడు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్, చంద్రశేఖర్ నాయకులు మస్తాన్ వళి, విజయరావు, చిన్నకృష్ణయ్య, నూనె శ్రీనివాసులు, తిరుపతి రెడ్డి , బాలచంద్రుడు పాల్గొన్నారు.

# పేదలకు దుస్తులు పంపిణీ



రాయచోటి.జనవరి14

ప్రభాతవార్త

రాయచోటి మండలం చెన్నముక్కపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ మమత దుస్తులు పంపిణీ చేశారు. స్వగృహంలో 100 మంది మహిళలకు చీరలు, 100మంది పురుషులకు పంచెలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామస్థులను బట్టలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఆలోచనతో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ రోజు దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సంక్రాంతి పండుగ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నముక్కపల్లిలో 1, 2 పంచాయతీ కార్యదర్శులు రామచంద్ర, పవన్, చిన్నపరెడ్డి, ఉదయ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు నివారణపై ప్రజలకు అవగాహన



చిన్నమండెం.జనవరి14

ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల నివారణపై శనివారం రాయచోటి రూరల్ సిఐ లింగప్ప చిన్నమండెం బస్టాండులో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే సమయంలో పాటించవలసిన నియమాలను వివరించారు. ద్విచక్రవాహనంపై వెళ్లు వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. యువత నిబంధనలు పాటించడంతో పాటు అతి వేగాన్ని నియంత్రించాలి. ప్రతి వాహనం దారుడు ఇన్సూరెన్స్, లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ నియమాలు తప్పక పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్‌బాబు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన తెలుగు యువత అధ్యక్షుడు తౌహీద్, టీడిపి నాయకులు



చిన్నమండెం.జనవరి14 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లికి వచ్చిన టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును శనివారం చిన్నమండెం మండల తెలుగుయువత అధ్యక్షుడు తౌహీద్‌ఖాన్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపినట్లు వారు తెలిపారు. అలాగే సినీ హీరో, ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణను కూడా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం



గాలివీడు.జనవరి14

ప్రభాతవార్త

మండలంలోని గోరాన్‌చెరువు గ్రామం కరిమిరెడ్డిగారిపల్లిలో కరిమిరెడ్డి బొజ్జమ్మ జ్ఞాపకార్థం సందర్భంగా శనివారం వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ పోటీలను మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజవకర్గ టీడిపి ఇన్‌చార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి, టీటిడి పాలకమండలి మాజీ సభ్యులు నియోజవకర్గ టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు ముఖ్య అతిధులుగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం వస్తుందన్నారు. గ్రామీణ క్రీడాకారులకు మా ప్రోత్సాహం అన్నివేళలా ఉంటుందన్నారు. అనంతరం వాలీబాల్ ఆడి క్రీడకారులను ఉత్తేజపరిచారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులకు నిర్వాహకులు మధ్యాహ్నం భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, మార్కెట్‌కమిటి మాజీ ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ మహమ్మద్ రియాజ్, టిడిపి సీనియర్ నాయకులు డా.రామచంద్రారెడ్డి, పలు గ్రామాల పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వై అజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



టి.సుండుపల్లి.జనవరి14

ప్రభాతవార్త

మండలంలో సంక్రాంతి సంబరాలు వై.అజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కన్వీనర్ వై.అన్నారెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలులో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. స్వర్గీయ ఆదినారయణరెడ్డి, స్వర్గీయ రవీంద్రారెడ్డిల జ్ఞాపకార్థం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారం టోర్నమెంట్ వైకాపా మండల కన్వీనర్ ఆనందరెడ్డి, వైకాపా నేత అజయ్‌రెడ్డిలు ప్రారంభించారు. పోటీలో ప్రథమ బహుమతి 30వేలు, ద్వితియ బహుమతి 15వేలు, తృతియ బహుమతి 5వేలు ఉంటాయని అలాగే తాడు లాగుడు పోటీలు తిమ్మసముద్రం బ్రిడ్జి వద్ద మొదటి బహుమతి రెండు పొట్టేళ్లు, ద్వితియ బహుమతి ఒక పొట్టేలు, తృతియ బహుమతి నగదును ప్రోత్సాహక బహుమతిగా అలాగే ఇండోర్ బ్యాట్‌మింటన్ పోటీలలో ప్రథమ బహుమతి 8వేలు మరియు ట్రోఫీ బహుమతి 5వేలు, తృతియ బహుమతి 3వేలు, చతుర్ధ బహుమతి 2వేలు ఉంటాయని మరియు మరొక కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి యర్రపురెడ్డి జయమ్మ సంక్రాంతి పండుగ సందర్భంగా పలువురు మహిళలుకు వస్త్ర అన్నదానం చేశారు. రాష్ట్ర సాంఘీకశాఖ డైరెక్టర్ అజంతారాణి, మండల ఉపాధ్యక్షురాలు కదిరిచేని రెడ్డెమ్మ, అరుణ్, నాగిరెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రనాయక్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు వై.రామక్రిష్ణరెడ్డి, రవిప్రకాష్‌రెడ్డి, విశ్వనాధనాయక్, ఆర్గనైజర్‌లు, పిఇటి నాగార్జున, హరికుమార్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ



పులివెందుల రూరల్, జనవరి 14,

ప్రభాతవార్త :

పులివెందులలోని కోతిసమాధి వద్ద వెలసిన అయ్యప్ప ఆలయంలో శనివారం అయ్యప్ప పడిమెట్ల పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మకర సంక్రాంతి సందర్భంగా శబరిమలలో మకరజ్యోతి దర్శనాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా సాంప్రదాయ బద్దంగా తాంత్రికరాధన పద్ధతిలో నిర్వహించే 18మెట్ల పడిపూజను ఘనంగా ఆలయ ప్రధాన అర్చకులు సాయి, గురుస్వామి వెంకటరామిరెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ శబరిమల సన్నిధానంలో ఉండే 18మెట్లకు విశేష ప్రధాన్యత కలిగి ఉందని దుష్టశక్తులను సంహరించడానికి అయ్యప్పస్వామి ఉపయోగించిన 18 ఆయుధాలుగా వీటిని పేర్కొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తజనానికి తీర్థ ప్రసాదాలు ఆలయ నిర్వాహకులు పంపిణీ చేశారు.

## శిల్పారామంలో సంక్రాంతి సందడి



పులివెందుల రూరల్, జనవరి 14, ప్రభాతవార్త :

పులివెందుల శిల్పారామంలో శనివారం సంక్రాంతి సంబరాలు మొదటి రోజు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పారిశ్రామిక వేత్త కోలా ప్రసాద్, బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గుర్‌ప్రసాద్‌ల సహకారంతో డి.జె.డ్యాన్స్ అకాడమీ శిష్య బృందంచే జానపద, వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు చిట్టి, గూడూరు గురుప్రసాద్, కోలా ప్రసాద్, పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలి : ఎంపిపి



వీరబల్లి.జనవరి14

ప్రభాతవార్త

మండలంలోని ప్రజలు తెలుగుజాతీ సంక్రాంతి పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని మండల ఎంపిపి గాలివీటి రాజేంద్ర నాథరెడ్డి తెలిపారు. ఆనందంగా సంప్రదాయబద్ధంగా జరపాలన్నారు. మకర సంక్రాంతి పుణ్యకాలం రావడంతో మండలంలోని ప్రజలు సంతోషంగా జీవనం సాగించాలని, ఆర్థికంగా ప్రతి ఒక్కరు ఎదగాలని తెలిపారు. అదే విధంగా మండల ప్రజలకు నాయకులుకు అధికారులుకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి నుంచి పీరయ్య స్వామి ఆరాధనోత్సవాలు



చిన్నమండెం.జనవరి14 ప్రభాతవార్త

మండలంలోని చిన్నర్సుపల్లి గ్రామం పీరయ్య మఠంలో 217 సంవత్సరాల క్రితం సజీవ సమాధి అయిన మహిమాన్వితుడు పీరయ్య స్వామి ఆరాధనోత్సవాలు ఆది, సోమవారం రెండు రోజులు పాటు ఘనంగా జరగనున్నట్లు మఠం పీఠాధిపతి తెలిపారు. ఆదివారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు, పుష్ప అలంకరణ, సోమవారం ఉదయం మౌలాలి జండా ఊరేగింపు ఉంటుందని తెలిపారు. అలాగే ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. అన్నదాన కార్యక్రమం ఉంటుంది కావునా ప్రజలు వేలాదిగా పాల్గొని పీరయ్య స్వామిని దర్శించ తరించాలని కోరారు.

## వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



పులివెందుల, జనవరి 14, ప్రభాతవార్త :

ఏపీ వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ 2023 నూతన సంవత్సర క్యాలెండరును పులివెందుల నియోజకవర్గ వైఎంఆర్‌సీపీ ఇన్‌ఛార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి ఆవిష్కరించారు. శనివారం పులివెందులలో ఉన్న ఆయనను వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిసి క్యాలెండరును ఆవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా వైఎస్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వైకాపా అనుబంధ సంస్థగా వైఎస్ఆర్‌టీఎఫ్ చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉపాధ్యాయుల సమస్యల పట్ల, విద్యావిభాగంలో విద్యార్థులకు విభిన్న ప్రయోజనాలు కల్పించేందుకు కృత నిశ్చయంతో పనిచేస్తున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా వైఎస్ఆర్‌టీఎఫ్ సభ్యులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టీఎఫ్ రాష్ట్ర నాయకులు సి.కె.వెంకటనాథరెడ్డి, జిల్లా నాయకులు ప్రభాకర్‌రెడ్డి, పవన్, జగన్‌మోహన్‌రెడ్డి, ఓబుళరెడ్డి, సురేష్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సతీష్, గంగాధర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, పాల్గొన్నారు.

## కోదండ రామాలయ అభివృద్ధికి 1లక్ష విరాళం



టి.సుండుపల్లి.జనవరి14 ప్రభాతవార్త

మండలంలోని పెద్దినేని కాల్వ గ్రామ పంచాయతీ బూడిదేటిపల్లిలో నిర్మించిన రామాలయం అభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ నాయకులు అజయ్‌రెడ్డి లక్షరూపాయలు అరుణ్, నాగిరెడ్డి, అజంతమ్మలతో కలసి శనివారం అందజేశారు. ఆలయ అభివృద్ధికి నగదును అందజేసి నందుకు ఆయన గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డెమ్మ, రవిప్రకాష్‌రెడ్డి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు నరసింహాలు మృతి

ఒంటిమిట్ట, జనవరి14, ప్రబాతవార్త:

మండలానికి చెందని సీనియర్ పాత్రికేయుడు, కోదండ రామాలయం మాజీ చైర్మన్ బొల్లి నరసింహాలు గుండెపోటుతో మృతి చెందారు. శనివారం తెల్లవారుజామునసరసింహాలు గుండెపోటుకు గురైనారు. పాత్రికేయుడుగా పలు పత్రికల్లో పని చేశారు. రాష్ట్ర మాజీ మంత్రి రామచంద్రయ్యకు ముఖ్య అనుచరుడుగా వున్నరు. ఈయనకుబార్య, ఇద్దరు కుమార్తెలు వున్నరు. సీనియర్ పాత్రికేయుడు నరసింహాలు మృతి చెం దడంతో మండలంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రి కేయులు, జిల్లా పాత్రికేయులు, పాత్రికేయ సంఘం నాయ కులు, స్నేహితులు భౌతిక గాయానికి నివా ళులర్పించారు. నరసింహాలు మృతితో మండలంలో విషాద చాయలు ఆలుము కున్నాయి. రాష్ట్ర మాజీ మంత్రి రామచంద్రయ్య, రాజంపేట టిడిపి ఇన్‌చార్జి చెంగల్‌రాయుడు రాజంపేట టిడిపి నాయకుడు చమర్తి జగన్‌మెహన్‌రాజు ,టిడిపిమండల ప్రదాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, పలు పార్టీ నాయకులు బౌతిక కాయానికి నివాళులు ఆర్పించారు.

## ప్రజలందరూ సంతోషంగా సంక్రాంతి జరుపుకోవాలి

**స్వర్గీయ పీఠాధిపతి కుమారుడు వెంకటాద్రి స్వామి**



బ్రహ్మంగారి మఠం,

జనవరి 14 ప్రభాతవార్త

ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభ దశలోనే తెలుగు వారికి ప్రధానమైన పండుగలలో ఒకటైన సంక్రాంతి పండుగను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని, వారి ఇంట లక్ష్మిదేవి కొలువై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, ప్రజలందరికీ జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని స్వర్గీయ పీఠాధిపతి వీరబోగ వసంత వెంకటేశ్వర స్వామి జ్యేష్ఠ కుమారుడు వెంకటాద్రి స్వామి పేర్కొన్నారు. ఈ పండుగకు కొత్త పంటలు, కొత్త అల్లుళ్ళు, దూర ప్రాంతాలలో కుమారులు, కోడళ్ళు, బంధుమిత్రులు కొత్త బట్టలతో పిల్లలు, పెద్దలు, మహిళలు బోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. మూడు రోజుల పాటు జరుగనున్న సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యుల మధ్య, స్నేహితుల మధ్య ఆప్యాయంగా, అన్యోన్యంగా జరుపుకుంటారని, ప్రతి ఒక్కరికీ పండుగ ఆనందాలు, సంతోషాలు పంచి ఇవ్వాలని జేజినాయన అయిన వీరబ్రహ్మేంద్ర స్వామిని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

## వేడుకగా శ్రీలక్ష్మివృషభాచలేశ్వరుడి కల్యాణం

వేంపల్లె, జనవరి 14, ప్రభాతవార్త :

వేంపల్లెలోని మెయిన్‌బజార్‌లో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవృషభాచ లేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ఈవో శ్రీధర్, ఛైర్మన్ కురాకుల వెంకటేష్, ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్ నేతృత్వంలో వేంపల్లెకు చెందిన కొత్తపల్లె రమేష్ బాబు, ధరణిప్రియ దంపతులు, కడపలోని బృందావన్ కాలనీకి చెందిన శివశంకర్, సుగుణ దంపతుల సహకారంతో స్వామి, అమ్మవార్ల కల్యాణం వేడుకగా నిర్వ హించారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు గడ్డం బాలాజి, శ్రీనివాసులు, రాధమ్మ, గంగాధర్, ఆలయ సిబ్బంది కొండయ్య, లక్ష్మిరెడ్డి, దాసిరెడ్డి పాల్గొన్నారు.

## బద్దెన కళాపీఠం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**- బద్దెన కళాపీఠం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి**

బద్వేలు, జనవరి 14 ప్రభాతవార్త :



స్థానిక ఎన్జీవో హోం నందు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బద్దెన కళాపీఠం ఆధ్వర్యంలో శనివారం కవి సమ్మేళన విద్యార్థినులకు భక్తి పాటల పోటీలు నిర్వహించినట్లు కళాపీఠం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి పేర్కొన్నారు. సమావేశానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి, సిహెచ్‌వో పొన్నవోలు సాంబశివా రెడ్డి ఈ కవి సమ్మేళనానికి కడప జిల్లా వ్యాప్తంగా డా॥ మూలే రామమునిరెడ్డి, గొంటుముక్కుల గోవిందు, డా॥ పల్లా కృష్ణ, గంగనపల్లె వెంకట రమణ, డా॥ అనుగూరు చంద్రశేఖర్ రెడ్డి, డా॥ పి.సి.కమలుద్దీన్, యాడికి శివ ప్రభాకర్ రెడ్డి, డా॥ జి.వి.సాయి ప్రసాద్, కల్లూరు బాల యల్లారెడ్డి, మూర సుధాకర్ తదితరులు పాల్గొని సంక్రాంతి పండుగ విశిష్టత గురించి వారి వారి శైలిలో కవిత్వాన్ని పండించారు. కార్యక్రమంలో మధ్యలో బద్వేలు వాసి జానపద రత్న కోటపాటి ఓబులేసు జానపద కచేరి ప్రేక్షకులను ఆనందింపజేసిందని, భక్తి పాటల పోటీల విజేతలైన విద్యార్థినులకు బహుమతులను ప్రధానం చేశారు. కవులను తోశాలువా, పూలమాలలు, మెమెంటోలతో సత్కరించారు. అదే విధంగా బద్దెన కళాపీఠంకు చెందిన కార్యవర్గ సభ్యులైన పెద్దలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓసి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కందనూరు వెంకటసుబ్బారెడ్డి, బద్దెన కళాపీఠం ప్రధాన కార్యదర్శి శంబూ ప్రసాద్, చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, కోటపాటి ఓబులేసు, గౌరవ అధ్యక్షులు గడి పుల్లంరాజు, కె.వి.సుబ్బారెడ్డి, ఫ్రెండ్స్ సేవా సంఘం అధ్యక్షులు లాయం యోగయ్య, కోశాధికారి మునెపల్లె రాజయ్య, మల్లిఖార్జున, వెంకటసుబ్బయ్య, రాఘవరెడ్డి మరియు ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వికలాంగులకు ఆర్థికసాయం



రామాపురం.జనవరి14 ప్రభాతవార్త

రామాపురం మండలంలోని వికలాంగులకు ఆర్థిక సహాయాన్ని అందించిన కంటి వైద్య నిపుణులు డా.రెడ్డెన్న శనివారం రామాపురం మేదరపల్లి ఉడుమువారిపల్లి వికలాంగులకు తనవంతుగా ప్రతినెల ఒక్కొక్కరికి 300 చొప్పున 12 మందికి ఆరు నెలల పాటు ఆర్థికసాయం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగవైకల్యంతో ఏ పని చేయలేని కుటుంబానికి భారంగా మారి ఆర్థికంగా ఇబ్బందులులో ఉన్న వారిని గుర్తించి కనీస అవసరాలుకైనా ఉపయోగపడే విధంగా కొంత నగదును ప్రతినెల ఐదో తారీకు లోపు వారి ఇంటికి వచ్చి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ల, రంగారెడ్డి, మహిళా సమైఖ్య జిల్లా నాయకురాలు మర్రి సుమిత్ర లు మాట్లాడుతూ మానవసేవే మాదవ సేవ అని అన్నట్లు ఇబ్బందులు ఉన్న పేద ప్రజలను ఆదుకునేందుకు మరింత మంది దాతలు ముందుకు వచ్చి పేద ప్రజలను ఆదుకోవాలని పిలిపించారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు పాల్గొన్నారు.

## స్కూటర్ ఆయిల్ ట్యాంకర్ ఢీ : వ్యక్తి మృతి



రాయచోటి.జనవరి14

ప్రభాతవార్త

రాయచోటి పట్టణం గొల్లపల్లి బైపాస్ సమీపంలో శనివారం స్కూటర్ ఆయిల్ ట్యాంకర్ ఢీకొని మల్లిఖార్జున అనే యువకుడు దుర్మరణం పాలయ్యారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈమేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.







